అధికార పార్టీ నాయకుల కోసమేనా..

దుండిగల్ : కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సీపీఐ నాయకుడు శ్రీనివాస్

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్సీ, అధికారులు



జడ్సీ అపూర్వ చౌహాన్‌ను కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబిహాబేగం

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూ ఆక్రమనలు, అక్రమ నిర్మాణాలు, షెడ్లును అరికట్టేలా చర్యలు తీసుకోవాలని బాచుపల్లి మండలం సీపీఐ కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అధికారులు సమస్యలపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అధికారుల తీరుకు నిరసనగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి, ఈశ్వర్, యాదయ్య, కుమార్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో..

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 39 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్సీ అపూర్వ చౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 16 , ఇంజినీరింగ్ విభాగానికి 15 , ఎలక్ట్రికల్ విభాగానికి 6, ఎంటమాలజీ విభాగానికి 2 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 2 ఫిర్యాదులు రాగా... వచ్చిన 2 ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ విభాగానివేనని డీసీ వంశీకృష్ణ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్లో నిర్వహించిన ప్రజావాణిలో 2 ఫిర్యాదులు రాగా... టౌన్ ప్లానింగ్ విభాగానికి 2 ఫిర్యాదు వచ్చినట్లు డీసీ గంగాధర్ తెలిపారు.

ప్రజా సమస్యలపై ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో స్థానికులు పలు సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్వీకరించిన డీసీలు మల్లారెడ్డి, నరసింహ ఆయా విభాగాల అధికారులకు సమస్యలను త్వరితగతిగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు చేశారు.

అల్లాపూర్ : ప్రజావాణిలో అధికార పార్టీ నాయకులు భవన నిర్మాణాలపై ఇచ్చే ఫిర్యాదులకు అధికారులు వేగంగా స్పందించి సదరు నిర్మాణాలను సీజ్ చేసే అధికారులు అంతే వేగంగా సామాన్యుల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించాలని కార్పొరేటర్ సబియా బేగం జడ్సీ అపూర్వ చౌహాన్‌ను కోరారు. సోమవారం మూసాపేట జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా కార్పొరేటర్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఇప్పటికైనా వినతి పత్రంలో పేర్కొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాహిద్ షరీఫ్ బాబా, నాగుల సత్యం, జావీద్ దుద్దీన్, బొల్లు శ్రీనివాసరావు, కొండం శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ హమీద్, రామ్ రెడ్డి, మల్లేశం,రాంబాబు, మధుసూదనాచారి, మాధవాచారి పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

మియాపూర్ : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన మూడు ,పట్టణ ప్రణాళిక ,రెవెన్యూ ,ఎలక్ట్రికల్ విభాగాలకు సంబంధించి మూడు వినతులు వచ్చాయి. ఆయా విభాగాల అధికారులతో కలిసి డీసీ మోహన్ రెడ్డి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

డంపింగ్ యార్డుల్లోనే సెగ్రిగేషన్ చేస్తాం

జోనల్ కమిషనర్ కారును ముట్టడించిన కార్మికులు

మియాపూర్ : శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ సర్కిల్ డంపింగ్ యార్డ్‌లో చెత్త సేకరించే కార్మికులు సోమవారం జోనల్ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. ఇండ్ల వద్ద సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో సెగ్రిగేట్ చేసుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జోనల్ కార్యాలయానికి చేరుకుని జడ్సీ కారుని అడ్డుకున్నారు. కార్మికులు మాట్లాడుతూ.. చెత్త సేకరణను చేపడుతూ డంప్ యార్డ్ కు తరలిస్తున్నామని, ప్లాస్టిక్ ఇతర సామగ్రిని డంప్ యార్డు వద్ద వేరు చేసేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు జడ్సీ కారుకు అడ్డుపడ్డారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండ్ల వద్ద చెత్త సేకరణను వేరు చేసుకోవాలని, స్వచ్ఛ ఆటోల ద్వారా డంపు యార్డులోని యంత్రాల్లోవేయాలని స్పష్టం చేశారు. డంపు యార్డులో చెత్తను సెగ్రిగేట్ చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని తేల్చారు. ఇండ్ల వద్ద చెత్త సేకరణకు నిబంధనల ప్రకారం యజమానుల నుంచి డబ్బులు తీసుకునే వెసులుబాటు కల్పించామని, కార్మికుల భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నామని ,డంపు యార్డు వద వసతులు కల్పించామని జడ్సీ పేర్కొన్నారు నిబంధనలకు విరుద్ధంగా చేస్తే ఒప్పుకోమన్నారు.

ఆలయంలో చోరీ

జీడిమెట్ల : గుడి తలుపులు పగలగొట్టి ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన జీడిమెట్ల పీస్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారు జామున దొంగలు పడి నాగ పడిగ, హారతి పళ్లెం, అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహం, నీటి దార పాత్ర, పూజ వస్తువులు ఎత్తికెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సమస్యలపై ఫిర్యాదులను స్వీకరిస్తున్న కుత్బుల్లాపూర్ డీసీ నరసింహ



మియాపూర్ : ప్రజావాణిలో కమిషనర్‌కు సమస్యను విన్నవిస్తున్న మహిళ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రవణ్ కుమార్ నామినేషన్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దాసోజు శ్రవణ్ కుమార్ తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి లతో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తదితరులు

- కేపీహెచ్‌బీ కాలనీ

ప్రతిభావంతులకు ల్యాబ్‌ట్యాబ్‌లు పంపిణీ

ల్యాబ్‌ట్యాబ్‌లు అందజేసిన వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, సంస్థ సీఈవో మహాలక్ష్మి పార్థసారథి

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల, బెంగళూరు కేంద్రంగా ఉన్న అనన్య ఎన్జీవో సంస్థల మధ్య ఎంఓయూ లో భాగంగా..యూనివర్సిటీ కళాశాలలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ ద్వారా ప్రతిభావంతులైన 15 మంది విద్యార్థినిలకు ల్యాబ్‌ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి , రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, అనన్య సంస్థ సీఈవో మహాలక్ష్మి పార్థసారథి, కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.సురేశ్ బాబు ల్యాబ్‌ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే ఫ్రాంట్ ఇంజనీరింగ్ పై అవగాహన తరగతులను నిర్వహించారు.

ఎం ఓ యూలతో ఇరు సంస్థల ప్రతినిధులు

హెచ్‌సీయూ బయో ఫ్యాక్టర్ నడుమ కుదిరిన ఎంఓయూ

కొండాపూర్ : వ్యవసాయ రంగంలో నానో టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బయో ఫ్యాక్టర్ వ్యవసాయ బయో టెక్నాలజీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.బీజే రావు సమక్షంలో రిజిస్ట్రర్ డాక్టర్ దేవేశ్ నిగం, బయో ఫ్యాక్టర్ సీఈవో డాక్టర్ లక్ష్మీ నారాయణ రెడ్డి లో ఎంఓయూపై సంతకాలు చేశారు. వ్యవసాయ రంగంలో నానో టెక్నాలజీని ఉపయోగించి మెరుగైన ఫలితాలను రాబట్టేందుకు, నూతన ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు ఒప్పందం ఉపయోగకరంగా ఉంటుందని వీసీ అన్నారు. వ్యవసాయం, పౌల్ట్రీ, మత్స్య పరిశ్రమల్లో నానో టెక్నాలజీకి సంబంధించిన ప్రాజెక్టుల్లో బయో ఫ్యాక్టరీలో ఇంటర్న్ షిప్ అవకాశాలు ఈ ఒప్పందం ద్వారా అందనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ యు ఆర్ అండ్ డీ డైరెక్టర్ ప్రొ. సాగ్రామ్ సబత్, అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

కుత్బుల్లాపూర్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస్‌నగర్‌లో గుంతలమయంగా మారిన ప్రధాన రోడ్డుకు మరమ్మతులు చేయాలని టీ పీసీసీ లేబర్ సెల్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కమిషనర్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కమిషనర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పార్కులను కబ్జా నుంచి కాపాడండి

కొండాపూర్ : చందానగర్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, అర్జున్‌రెడ్డి కాలనీల పార్కు స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని సోమవారం జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డీసీ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ కాలనీ అధ్యక్షుడు వెంకటేశం, డిఫెన్స్ కాలనీ అధ్యక్షుడు విఠల్, అర్జున్‌రెడ్డి కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రసాద్ రాజు, వెంకటేశ్వర్లు, మహేశ్వర్ రెడ్డి, విజయ్, సాయిబాబు, కుమారస్వామి, ప్రభాకర్ ,కాలనీవాసులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి చిరస్మరణీయురాలు

కేపీహెచ్‌బీ కాలనీ : స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిచ్చిన సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ లో సావిత్రిబాయి వర్ధంతి సేపధ్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మియాపూర్ :మియాపూర్ డివిజన్ లో ని ముజఫర్ అహమ్మద్ నగర్‌లో ప్రజా సంఘాలు, ఏఐఎఫ్‌డీవై, ఏఐఎఫ్‌డీబ్ల్యూ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి ఏఐఎఫ్‌డీబ్లూ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అంగడి పుష్ప, ఏఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు.

వృద్ధుడు అదృశ్యం

దుండిగల్ : ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు అదృష్ట మైన ఘటన సూరారం పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన శేఖర్‌రెడ్డి తండ్రి మన్మధరెడ్డి ఈ నెల 8 న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. 9 న ఉదయం నిద్ర లేచి చూసేసరికి మన్మధ రెడ్డి కనిపించక పోవడంతో వాకింగ్‌కి వెళ్లినాడని భావించారు. సాయంత్రం పొద్దు పోతున్న ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు మన్మధ రెడ్డి ఆచూకీ కో సం పరిసర ప్రాంతాల్లో వెతికారు. బంధువులు, స్నేహితులు ఇండ్లలో ఆరా తీసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో శేఖర్ రెడ్డి సూరారం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గొలుసు దొంగ అరెస్ట్

దుండిగల్ : ఒంటరిగా మహిళ ఉండడాన్ని గమనించిన దుండగుడు మెడలోని రెండున్నర బంగారు పుస్తెల తాడును ఎత్తుకెళ్లిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాలను పీఎస్ సమావేశంలో ఏసీపీ శ్రీనివాసరావు తో కలిసి సీఐ ఉపేందర్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డకల్ మండలానికి చెందిన మొదలు నారాయణ సాగర్ కుటుంబం నగరానికి వలస వచ్చి వేర్వేరు ప్రాంతాల్లో నివాసముంటుంది. 2008 నుంచి జగద్గిరిగుట్టలో ఉంటున్న వారి కుటుంబం ఇటీవలే నిజాంపేటలోని రాజీవ్ గృహకల్ప సముదాయానికి మారింది. నారాయణ సాగర్ కొడుకు ప్రవీణ్ సాగర్ స్విగ్గీ, జొమాటోలో డెలివరీ బాయ్. ఆర్థిక ఇబ్బందులతో డబ్బులు సంపాదించాలని ఆలోచన రావడంతో 8న నిజాంపేటలోని రాజీవ్ గృహకల్పలో నివాసముంటూ బట్టలు ఇస్త్రీ చేసే బెలమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండడానికి గమనించి ప్రవేశించాడు. అతను బట్టలు ఇస్త్రీ ఇవ్వడానికి వచ్చాడని భావించిన బేలమ్మ ప్రవీణ్ సాగర్ తో అందరి లాగానే మాట్లాడింది. ప్రవీణ్ సాగర్ ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు పుస్తెల తాడుపై దృష్టి నిలిపి అతను చూసి తెంపుకొని పరారయ్యాడు. దీంతో బేలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి.. నిందితుడిని ప్రగతినగర్ అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు.



దుండిగల్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాచుపల్లి మండలం పీఆర్టీయూ బాచుపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్మగళ్ల నర్సిములు మాలి ప్రమోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్, బాచుపల్లి , ప్రగతినగర్ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మండల విద్యాశాఖాధికారి ఎం.వి.వి. రామకృష్ణ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : మహిళా దినోత్సవం సందర్భంగా బాలానగర్ మండల పరిధిలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఎంఈఓ హరిచందర్ సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అల్లాపూర్, మార్చి10: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మోతి నగర్ వార్డు కార్యాలయంలో సోమవారం సమాఖ్య సంఘాలకు చెందిన మహిళ ఆర్పీలను కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి సహకరించండి

నిర్మాణ్ సంస్థ ప్రతినిధులకు వినతి పత్రం అందజేస్తున్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 10: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ప్రిన్సిపాల్ వెంకటయ్య కోరారు. సోమవారం మాదాపూర్‌లోని నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీఈవోకు వినతిపత్రం అందజేశారు. 2001లో మూడెకరాల్లో ఆర్ అండ్ బీ భవనంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు అనంతరం 2021 లో కోటి రూపాయలతో ఆరు అదనపు తరగతి గదులు నిర్మించారని తెలిపారు. చపాత ఆర్ అండ్ బీ భవనంలోని 14 గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని.. 1300 మంది విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలను షిఫ్టుల వారీగా నిర్వహించాల్సి వస్తుందని వాపోయారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

మియాపూర్ : భార్యాభర్తల మధ్య గొడవతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మియాపూర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది ఎస్సై రాజేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, నంద్యాల కు చెందిన సంగి రెడ్డి నరసింహారెడ్డి(28), విష్ణు ప్రియ తో 2023 , సెప్టెంబర్ 3న వివాహం జరిగింది. వీరికి ఆరు నెలల కుమారుడు ఉన్నాడు. నరసింహారెడ్డి మియాపూర్ పీఎస్ పరిధిలోని ఆదిత్య నగర్ కృష్ణ కాలనీలో మూడు నెలల నుంచి నివాసం ఉంటూ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం బాబుకు అన్నం తినిపించే విషయంలో నరసింహారెడ్డి , విష్ణు ప్రియ మధ్య వాగ్వాదం జరిగింది. నరసింహారెడ్డి కోపంతో గదిలోకి వెళ్లి డోర్ వేసుకున్నాడు. ఎంతకీ రూమ్‌లో నుంచి బయటికి రాకపోవడంతో భార్య డోరు కొట్టినా ఉలుకు పలుకు లేదు. దీంతో స్థానికుల సహాయంతో బద్దలు కొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్ రాడ్ కు చున్నీత్తో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు . పరిశీలించి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో యువతి..

కుత్బుల్లాపూర్ : ప్రేమించిన యువకుడు మోసం చేశాడని మనస్తాపానికి గురైన యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల్ జిల్లా ఇమాంపూర్ గ్రామానికి చెందిన కండల ప్రియాంక (27) నగరానికి వలస వచ్చి సుచిత్రలోని ధనలక్ష్మి హాస్టల్లో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకుంటుంది. ఇదే క్రమంలో నగరానికి చెందిన బంకురు రవికుమార్ అనే యువకుడితో కొన్ని రోజులుగా పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. కాగా పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడంతో మనస్తాపానికి గురైన ప్రియాంక సోమవారం తాను ఉంటున్న హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ దవాఖానకు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

J V S స్విచ్ గేర్స్ LLP
LLPIN: AAL-4282

దిగువ తెలిపిన వారికి,
రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ
2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, తట్టిఅన్నారం నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068, తెలంగాణ

ఫారం నెం.URC-2
చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీస్ ఇస్తూ ప్రకటన
[కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(b) మరియు కంపెనీల (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1)ను అనుగుణంగా]

1. J V S **స్విచ్ గేర్స్** LLP **ఒక** LLPను కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXIలోని పార్ట్ I క్రింద నమోదు కావచ్చునని ROC **హైదరాబాద్** వద్ద రిజిస్టర్‌కు దరఖాస్తు చేయుటకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు ఇవ్వడమైనది.
2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నాయి:
ఎ) H&T ప్యానెల్స్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్, కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్స్ (CT), పొటెన్షియల్ ట్రాన్స్‌ఫార్మర్స్ (PT), సింగిల్ & త్రీ-ఫేజ్ డిట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, హై వోల్టేజ్/ హై కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్స్, రెక్టిఫైర్, స్పెషల్ పర్పస్ మరియు ఫర్నేస్ ట్రాన్స్‌ఫార్మర్స్‌తో సహా, ఇండస్ట్రియల్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ తయారీ, స్థాపన, నిర్వహణ మరియు మరమ్మతుల వ్యాపారం చేపట్టుట. అదనంగా ఎల్క్ట్రికల్ మోటార్స్, ఇసోలేటర్స్, ఇన్సులేటర్స్, లైటింగ్ & సర్జ్ అరెస్టర్స్, సర్జ్ కౌంటర్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్స్, బస్ బార్ డక్ట్స్, డై-క్యాస్టింగ్ కనెక్టర్స్ మరియు ఇతర సంబంధిత మెటీరియల్స్ తయారీ మరియు సర్వీస్.
బి) డిజైన్, అమలు మరియు నిర్వహణతో సహా సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు కాంట్రాక్ట్స్ మరియు సబ్ కాంట్రాక్ట్స్ చేపట్టుట. ఇన్వెర్టర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, స్విచ్‌గేర్, మోటార్స్, మరియు వివిధ సిస్టమ్స్‌కు పవర్, టెలికమ్యునికేషన్ మరియు ఇండిస్ట్రియల్ అప్లికేషన్స్ కొరకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌తో సహా కండక్టర్స్, కేబుల్స్ మరియు పవర్ ఎలక్ట్రానిక్స్ తయారీ, ట్రేడ్, దిగుమతి, ఎగుమతి మరియు సర్వీస్.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని సర్వే నెం.79, ప్లాట్ నెం.డి3, ఫేజ్-IV IDA జీడిమెట్ల, గాజులరామారం గ్రామం, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500055 వద్ద ఆఫీస్ నందు తనిఖీ చేసుకోవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని ప్రాతిపదికగా 9HCQ+GG2, GSI పోస్ట్, తట్టిఅన్నారం, కార్పొరేట్ భవన్ రోడ్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్, తెలంగాణ-500068 రిజిస్టార్‌కు, దాని నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులు (21 రోజులు) లోగా తెలుపవచ్చును.

దరఖాస్తుదారుల పేరు
తేది: 10-03-2025 **అభినవ్ కుమార్ రెడ్డి జంఝాపురం**
వనజ జంఝాపురం